

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

13 నవంబర్ 2025 పేజీలు : 08

గురువారం


# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా.. ఉద్యమ పోరు





నెల్లూరు నగరంలో.. వైఎస్ఆర్‌సీపీ నిరసన

పర్వతరెడ్డి నేతృత్వంలో దిగ్విజయంగా సాగిన నిరసన ర్యాలీ






నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :

నెల్లూరు వీఆర్సీ సెంటర్‌లో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధ వారం ప్రజా ఉద్యమ పోరు కార్యక్రమం దిగ్విజయంగా సాగింది. కార్యక్రమానికి వైఎస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలతో పాటుగా యువజన, విద్యార్థి విభాగం నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వీఆర్సీ కూడలి నుంచి ప్రారంభమైన నిరసన ర్యాలీ.. కలెక్టరేట్ వరకు జన ప్రభంజనంలా సాగింది. మెడికల్ కళాశాలలో ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా.. యువజన విద్యార్థి విభాగాల నేతల చేసిన నినా దాలతో కలెక్టరేట్ ప్రాంగణం మార్మోగింది. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లో వైఎస్ఆర్సిపి నేతలతో కలిసి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.. జాయింట్ కలెక్టర్‌ను కలిసి, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను.. విరమించుకునేలా ప్రభుత్వా నికి తమ అభ్యర్థనను తెలియజేయాలని కోరుతూ.. మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ రాష్ట్రంలో స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి జగన్మోహన్ రెడ్డి పాలన ప్రారంభం అయ్యేవరకు, కేవలం 11 మెడికల్ కళాశాలలు మాత్రమే ఉంటే.. వైసీపీ ప్రభుత్వంలో ఏకంగా 17 నూతన మెడికల్ కళాశాలలను తీసుకువచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిదన్నారు. అయా కళాశాలలకు కేంద్రం నుంచి అన్ని అనుమతులు తీసుకువచ్చి.. ప్రారంభించే క్రమంలో మూడు దశల్లో పూర్తి చేసి, ప్రజలకు అందించాలని నిర్ణయించారన్నారు. అందులో భాగంగా మొదటి దశలో కళాశాలలు పూర్తిచేసి జగన్ మోహన్ రెడ్డి గారు ప్రజలకు అందించడం జరిగిందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మిగిలిన కళాశాలలను పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ.. ఈరోజు అవేమీ పట్టవన్నట్టుగా ప్రైవేటు వ్యక్తులకు.. ఆ కళాశాలలను అప్పగించడం దుర్మార్గమన్నారు. చంద్రబాబు నాయుడు ఈ మెడికల్ కళాశాలలన్నిటిని వాళ్ల పార్టీ

-మిగతా 2లో

## ప్రభుత్వ పాఠశాలల్లో.. మౌలిక వసతులపై రాజీపడొద్దు

**అధికారులకు మంత్రి నారాయణ ఆదేశం**




నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులపై మంత్రి నారాయ ణ ప్రత్యేక దృష్టి పెట్టారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు విద్యనందించేలా చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా సిటీ నియోజకవర్గంలో ఉన్న పలు ప్రభుత్వ పాఠశాలలో

-మిగతా 2లో

- రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి పేదోళ్ల సొంతింటి కల
- సాకారం చేసిన సీఎం చంద్రబాబు
- కూటమి ప్రభుత్వం అధికలారంలోనికి వచ్చాక కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా 2 వేల 15 పక్కా గృహ నిర్మాణాలు పూర్తి చేశాం
- కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా 8 వేల 160 మంది లబ్దిదారులకు త్వరలో ఇళ్ల పట్టాలు అందజేస్తాం
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



## పేదోళ్ల సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం



- చిన్న పడుగుపాడు ఎన్టీఆర్ నగర్ లేఅవుట్‌లో పక్కా గృహాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కలెక్టర్ హిమాన్షు శుక్లా

నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కోవూరు నియోజకవర్గవ్యాప్తంగా 2,015 పేదల

-మిగతా 2లో

## ఇమామ్, మౌజన్‌ల గౌరవ వేతనాల కోసం

# రూ.90 కోట్లు మంజూరు


- రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని మరోసారి నిరూపించింది
- చంద్రబాబు దూరదృష్టి, సమానత్వ నిబద్ధత వల్లే ముస్లింల అభివృద్ధి జరుగుతుంది
- ముస్లింలపై చంద్రబాబు చూపిన చిత్తశుద్ధికి ముస్లిం సమాజం కృతజ్ఞతలు తెలియజేస్తుంది
- మంత్రి ఫరూక్‌కు ప్రత్యేక ధన్యవాదాలు
- ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని మరోసారి నిరూపించిందని ఏపీ వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో 90 కోట్లు విడుదల చేస్తూ.. ఇమామ్, మౌజన్‌లకు నెలకు రూ.15 వేల చొప్పున గౌరవ వేతనాలు చెల్లించేందుకు ఆమోదం తెలిపింది. ప్రభుత్వ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆయన ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం 2024 ఏప్రిల్, మే, జూన్ నెలలతోపాటు 2025 జనవరి నుండి సెప్టెంబర్ వరకు గౌరవ వేతనాలు మంజూరు చేసిందని ఆయన పేర్కొన్నారు. సమాజంలో సద్భావన, ఆధ్యాత్మిక, విలువలను నిలబెట్టడానికి కృషి చేస్తున్న రాష్ట్రంలోని వేలాది ఇమామ్‌లు, మౌజన్‌లకు ఇది ఎంతో ఉపశమనం కలిగించే చర్యగా ఆయన అభివర్ణించారు. మైనార్టీలపై చిత్తశుద్ధి చూపిన చంద్రబాబు నాయుడుకు ముస్లిం సమాజం కృతజ్ఞతలు తెలియజేస్తుందన్నారు. అలాగే, ప్రభుత్వం విడుదల చేసిన నిధులు ప్రతి అర్హుడి చేతికి సకాలంలో చేరేలా వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటున్నారని, సమాజ అభివృద్ధి కోసం ప్రతి సామాజిక వర్గాన్ని సమానంగా చూసే నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. చంద్రబాబు దూర దృష్టి పరిపాలన నైపుణ్యం సమానత్వ నిబద్ధత వల్లే మైనారిటీల అభివృద్ధి జరుగుతుందని మైనారిటీల పథకాలు కొత్త దిశగా సాగుతున్నాయన్నారు. మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఇమామ్, మౌజ్జిన్ మన ప్రభుత్వం పట్ల విశ్వాసంతో ముందుకు సాగాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో..

# మౌలిక వసతులపై రాజీపడొద్దు



(మొదటి పేజీ తరువాయి)
అభివృద్ధి కార్యక్రమాలకు బుధవారం శ్రీకారం చుట్టారు. జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి పొంగూరు నారాయణ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. 8వ డివిజన్లోని స్టోన్ హౌస్ పేటలో ఉన్న ఆర్‌ఎస్‌ఆర్ స్కూల్‌తో పాటు.. 14వ డివిజన్లోని మల్లెల సంజీవయ్య స్కూల్ ఆధునికీకరణ పనులపై ఆరా తీశారు. పనులు జరుగుతున్న చోటుకు వెళ్లి పరిశీలించారు. అత్యున్నత ప్రమాణాలతో పాఠశాలల ఆధునికీకరణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వీఆర్ మున్సిపల్ హైస్కూల్ కంటే మెరుగ్గా మౌలిక వసతులు ఉండాలన్నారు. నాణ్యత ప్రమాణాలలో ఎక్కడా రాజీపడద్దని అధికారులను ఆదేశించారు. తరచుగా ఆకస్మిక తనిఖీలు చేస్తుంటానని, పనులలో జాప్యం నిర్లక్ష్యం వహించవద్దన్నారు. కార్యక్రమంలో కమిషనర్ నందన్, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ విజేత రెడ్డి, 14 డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాప్ కుమార్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పసుపులేటి మల్లి, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదోళ్ల సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)
పక్కా గృహ నిర్మాణాలు పూర్తయ్యాయని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. కోవూరు మండలం చిన్న పడుగుపాడు గ్రామంలోని ఎన్టీఆర్ నగర్ లే అవుట్లో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో కలిసి నిర్మాణాలు పూర్తయిన 38 పక్కా ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం వేసిన లే అవుట్లలో మౌలిక సదుపాయాలు కల్పించి ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం అస్తవ్యస్త విధానాల కారణంగా పేదల ఇళ్ల నిర్మాణం, ఇంటి స్థలాల మంజూరులో జాప్యం జరిగిందన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతిల్లు ఉండాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పం నేటి పక్కా ఇళ్ల ప్రారంభోత్సవంతో సాకారమైందన్నారు. చిన్న పడుగుపాడు ఎన్టీఆర్ లే అవుట్‌లో పక్కా ఇళ్ల ప్రారంభోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. నూతన గృహ ప్రవేశం చేస్తున్న లబ్ధిదారులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. చిన్న పడుగుపాడు ఎన్టీఆర్ నగర్ లేఅవుట్లో సీసీ రోడ్ల కోసం 10 లక్షలు కేటాయించినట్లు ఆమె పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి దశల వారీగా పక్కా ఇళ్ళు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలనేది మన ప్రభుత్వ సంకల్పమన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 98 'ఎన్టీఆర్ నగర్ లే అవుట్ల'లో 8 వేల 160 మంది లబ్ధిదారులను ఎంపిక చేశామన్నారు. అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు లాంటివన్నారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా, సురక్షితంగా ఉండాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పమన్నారు. నియోజకవర్గంలోని ఎన్టీఆర్ నగర్ లే అవుట్లలో తాగునీరు, రోడ్లు, డ్రైన్లు లాంటి మౌలిక వసతులు కల్పించే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అధికారులను కోరారు. ఇల్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా ఇళ్లు మంజూరు చేయించేందుకు కృషి చేయిస్తానన్నారు. గత ప్రభుత్వ హయాంలో సౌకర్యాలు లేని సొంత స్థలాలలో లేఅవుట్లు వేసి ప్రజాధనం కొల్లగొట్టారని ఆరోపించారు. వైసిపి పాలనలో విడవలూరు మండలం వావిళ్లలో గిరిజనుల పక్కా గృహాల నిర్మాణంలో కాంట్రాక్టర్లు పాల్పడ్డ మోసాన్ని ఆమె కలక్టర్ హిమాన్షు శుక్లా దృష్టి తెచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి పేదోళ్ల సొంతింటి కలను సీఎం చంద్రబాబు నాయుడు సాకారం చేశారన్నారు. అనంతరం చిన్న పడుగుపాడు ఎన్టీఆర్ నగర్ లేఅవుట్లో పూల పుష్పరాణి, మత్స్య పద్మావతి, పోలిశెట్టి వెంకటమ్మ, గందెళ్ళ లక్ష్మి, పొన్నపూడి శాంతమ్మ అనే పక్కా గృహాల లబ్దిదారులకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఇళ్ల తాళాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ ప్రత్యూష, జిల్లా హౌసింగ్ పిడి వేణుగోపాల్, పెన్నాడెల్టా చైర్మెన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, చిన్న పడుగుపాడు సర్పంచ్ లక్ష్మి ప్రసన్న, టిడిపి నాయకులు జెట్టి మదన్ కుమార్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, చెంబేటి పెంచలయ్య, బత్తల రమేష్, ఆవుల వాసు తదితరులు పాల్గొన్నారు.



# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా.. ఉద్యమ పోరు

(మొదటి పేజీ తరువాయి)
ఎమ్మెల్యేలు, మంత్రులకు అప్పణంగా.. కారు చౌకగా కట్టబెట్టారని మండిపడ్డారు. ఈరోజు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా.. వైయస్ జగన్మోహన్ రెడ్డి కోటి సంతకాల సేకరణ.. ప్రజా ఉద్యమ కార్యక్రమానికి పిలుపునిచ్చారన్నారు. ప్రజా ఉద్యమానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని, తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు కూడా.. ఈ కార్యక్రమంలో పాల్గొంటూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి సంతకాలు చేస్తున్నారన్నారు. మీవెంట మేముంటాం.. ఇది మా పిల్లల భవిష్యత్తుకు సంబంధించిన అంశమని, ప్రభుత్వ వైద్యం పేదల హక్కని.. వారు ముందుకు రావడం చూస్తుంటే.. ఈ ఉద్యమానికి ఎంత బలం చేకూరుతుందో అర్థం అవుతుందన్నారు. అందులో భాగంగా ఈరోజు 175 నియోజకవర్గాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరసన ర్యాలీలు చేపట్టి.. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ విరమించుకునే దిశగా, అధికారులకు విజ్ఞాపన పత్రాలు అందించడం జరుగుతుందన్నారు. నెల్లూరు నగర నియోజకవర్గంలో జరిగిన ఉద్యమ పోరు కార్యక్రమానికి.. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి నిరసన తెలియజేయడం చూస్తుంటే.. ప్రజల్లో ఈ ఉద్యమానికి లభిస్తున్న స్పందన అర్థమవుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి.. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా ప్రభుత్వ మెడలు వంచుతామన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం

## ఆనం ఆధ్వర్యంలో రూరల్ తహసిల్దార్‌కి వినతి

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ ప్రజా ఉద్యమం కార్యక్రమం నెల్లూరు రూరల్ నియోజక వర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యం లో భారీ ర్యాలీగా నెల్లూరు రూరల్ మండల రెవెన్యూ అధికారి కార్యాలయం వరకు వెళ్లి తహసిల్దార్‌కి ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడాన్ని తక్షణమే నిలుపుదల చేయాలని కోరుతూ నెల్లూరు రూరల్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ




సభ్యులు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్ ఇన్చార్జులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ, నెల్లూరు రూరల్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రపంచ న్యూమోనియా దినోత్సవం

## న్యూమోనియా నివారణ మన చేతుల్లోనే మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు సూచన

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్వాసకోశ వ్యాధుల నిపుణులు, మెడికవర్ హాస్పిటల్స్ డాక్టర్ జిఎల్ సుష్మిత మాట్లాడుతూ.. 'న్యూమోనియా ఒక సాధారణమైనదే. అయినా నిర్లక్ష్యంగా వదిలేస్తే ప్రాణాపాయ పరిస్థితులకు దారితీస్తుంది. వ్యాక్సిన్ తీసుకోవడం, శ్వాసకోశ ఆరోగ్యంపై శ్రద్ధ చూపడం, మొదటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించడం ఎంతో ముఖ్యం అని తెలిపారు. ప్రతి సంవత్సరం నవంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా 'ప్రపంచ న్యూమోనియా దినోత్సవం'గా జరుపుకుంటారు. ఈ దినోత్సవం ఉద్దేశ్యం – న్యూమోనియా వ్యాధి తీవ్రత, నివారణ, ముందస్తు చికిత్స అవసరంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం. న్యూమోనియా అనేది ఊపిరితిత్తుల లో బాక్టీరియా, వైరస్ లేదా ఫంగల్ ఇన్ఫెక్షన్ వల్ల కలిగే శ్వాసకోశ వ్యాధి. ఇది ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి ప్రాణాపాయకరంగా మారే అవకాశం ఉంటుంది. న్యూమోనియా లక్షణాలు, అధిక జ్వరం, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతిలో నొప్పి, అలసట. ఈ లక్షణాలను ప్రారంభ దశలో గుర్తించడం, సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం అత్యంత ముఖ్యమైనది. సాధారణంగా ఈ వ్యాధి వ్యాక్సినేషన్, శుభ్రమైన వాతావరణం, సరైన పోషకాహారం, శ్రద్ధతో నివారించవచ్చు అని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ప్రకారం, న్యూమోనియా ప్రపంచ వ్యాప్తంగా చిన్నపిల్లల మరణాలకు ప్రధాన కారణాల్లో ఒకటిగా ఉంది. కానీ ఇది పూర్తిగా నివారించగలిగిన, చికిత్స చేయగలిగిన వ్యాధి. అందుకే ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ తీసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, శ్వాస సంబంధిత ఇన్ఫెక్షన్లకు జాగ్రత్తగా ఉండడం అవసరం. నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్ యూనిట్‌లో ప్రతి సంవత్సరం న్యూమోనియా దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, ఉచిత శ్వాసకోశ పరీక్షలు, వైద్య సలహాలు అందజేయబడు తున్నాయి. మా వైద్య నిపుణుల బృందం శ్వాసకోశ సంబంధిత వ్యాధుల నిర్ధారణ, చికిత్స, నివారణలో అత్యాధునిక సదుపాయాలను ఉపయోగి స్తోంది. న్యూమోనియాపై అవగాహన పెంపొందించడం అంటే కేవలం రోగాన్ని నివారించడం మాత్రమే కాదు, సమాజంలోని ప్రతి వ్యక్తి శ్వాస ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కూడా. ఈ ప్రపంచ న్యూమోనియా దినోత్సవం సందర్భంగా మనం మన ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని కాపాడుకునే సంకల్పం తో ముందుకు సాగుదామని డాక్టర్ జిఎల్ సుష్మిత తెలిపారు.

# మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మహా గర్జన

**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి తలపెట్టిన ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రాష్ట్రంలో ర్యాలీ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేర కు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలో ఆర్ఎస్ఆర్ కళ్యాణ మండపం లోకి నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్సిపి అభిమానులు అధిక సంఖ్యలో రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో హాజరయ్యారు. ఆర్ఎస్సార్ కళ్యాణ మండపం నుండి కావలి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ దగ్గర నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ఈ ర్యాలీని మహాగర్జనలా ప్రజలు తండోపతం డాలుగా ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో రాష్ట్రంలో 11మెడికల్ కాలేజీలు ఉన్నాయని వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 17 కాలేజీలో పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిది అని తెలిపారు. అలాగే ప్రభుత్వం మెడికల్ కాలేజీ లను ప్రైవేటుపరం చేయకూడదని వైసీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ తో పాటు రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల యొక్క మద్దతుతో బుధవారం నిరసన ర్యాలీని నిర్వహిం చామని అనంతరం అందించారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పరి పాలన కాదని ప్రజలను కల్లబొల్లి మాటలు చెప్పి మభ్యపెట్టి మాయ చేసి




ప్రభుత్వ వ్యతిరేక పాలనను నిర్వహిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ప్రజలు కళ్ళు తెలుసుకొని ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించా లని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, బోగోలు మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కామరాజు, కావలి రూరల్ మండలం కన్వీనర్ వాయుల తిరు పతి, సమాధి చైతన్య యాదవ్, అలాగే కావలి మాజీ కౌన్సిలర్స్, ఎంపీ టీసీలు, నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి అభిమానులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బుక్కాపురం పంచాయతీని కొనసాగించాలి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం బుక్కాపురం పంచాయతీని విడగొట్టి కొత్త పంచాయతీ చంద్ర పడియను ఏర్పాటు చేయవద్దని బుక్కాపురం పంచాయతీనే యధావిధిగా కొనసాగించాలని పంచాయతీ పాలకవర్గ సభ్యులు డిమాండ్ చేశారు స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచి చెరుకుల్ రసూల్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మెజారిటీ వార్డు సభ్యులు పంచాయతీని విడగొట్ట వద్దని కోరారు. సమావేశానికి 10 మంది వార్డు సభ్యులుకు 8 మంది సభ్యులు హాజరు కాగా ఆరుగురు పంచాయతీని కొనసాగించాలని కోరారు. కొంతమంది అధికార పార్టీ నేతలు వారి స్వార్థం కోసం బుక్కాపురం పంచాయతీని రెండుగా విడగొట్టాలని ప్రయత్నిస్తున్నారని దీనికి తాము పూర్తిగా వ్యతిరేకమని పాలకు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయమ్మ తదితరులు ఉన్నారు.

## పెదమాచనూరులో పేకాటరాయుళ్లు అరెస్ట్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని పెద్ద మాచనూరు పంట పొలాల్లో బుధవారం పేకాట ఆడుతున్నారని సమాచారం తెలుసుకున్న ఆత్మకూరు సీఐ గంగాధర్, మర్రిపాడు ఎస్ఐ శ్రీనివాసరావు పోలీస్ సిబ్బందితో కలిసి పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో పేకాట అడుతున్న 7మందిని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి మొత్తం రూ.50,240/- నగదు, 9 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాలలో అసాంఘిక కార్యక్రమలు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించే లేదని ఆయన హెచ్చరించారు.

## టీడీపీ కార్యకర్త ఇడంపల్లి మృతి చాలా బాధాకరం

● సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** బ్రహ్మ దేవి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త ఇడంపల్లి శివయ్య మృతి చాలా బాధాకరమని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన ఇడంపల్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. అదేవిధంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్థిక సాయం చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడారు. మంచి కార్యకర్తను పార్టీ కోల్పోయిందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్, సీనియర్ నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ, విష్ణువర్ధన్ రావు, మునుకూరు రవికుమార్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షుడు షేక్ అలిముత్తు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధులు




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గంలోని అనారోగ్య సమస్యలతో ఆర్థికంగా చితికిపోయిన పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఒక వరంలా సహాయ పడుతుందని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో సీఎం సహాయని చెక్కులను పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల చెందిన 83 మందికి 80లక్షల సీఎం సహాయనిధి చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ఎల్లప్పుడూ భావిస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్య తరగతి కుటుంబాలకు వారి ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకునేందుకు అత్యవసర పరిస్థితుల్లో ఉన్న కుటుంబానికి ఈ సహాయ నిధి బలంగా తోడువుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమద బాధితులకు ఉచిత వైద్యం భరోసా




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం ఎన్టీఆర్ నగర్ జాతీయ రహదారి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రైవేటు హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న వారిని బుధవారం డాక్టర్ ఎన్‌వి సుధీర్ కుమార్ పరామర్శించారు. ఈ సంఘటనపై నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ, జిల్లా సమన్వయకర్త డాక్టర్ ఎన్‌వి సుధీర్ కుమార్, జిల్లా మేనేజర్ వెంకట మురళి కలసి క్షతగాత్రులను పరామర్శించి మాట్లాడారు. క్షతగాత్రులుకు ఎన్టీఆర్ వైద్యసేవ పథకం ద్వారా మెరుగైన ఉచిత వైద్యం అందిస్తున్నామని, కుటుంబాలకు బరోసాగా ఉంటామని చెప్పారు.

# తెలుగుదేశంపార్టీలో కార్యకర్తే అధినేత

- కోవూరులో టీడీపీ మండల, గ్రామ కమిటీల ప్రమాణ స్వీకారం
- ప్రతి గ్రామంలో టీడీపీ పతాకం ఎగరాలి
- దేశంలో సామాజిక న్యాయం అమలు చేసిన ఏకైక పార్టీ టీడీపీ
- అంకితభావం కలిగిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ బలం
- మహానేత ఎన్టీఆర్ ఆశీర్వాదాలు, చంద్రబాబులోని నాయకత్వ లక్షణాలు కలగలసిన యువ కిషోరం నారా లోకేష్
- టీడీపీ సిద్ధాంతాలను, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళదాం..
- వారానికోరోజు పార్టీ కోసం కేటాయించండి, గ్రామ పరిధిలో సచివాలయ సిబ్బందితో కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేయండి
- చంద్రబాబుకి ఓటరుకి మధ్య కార్యకర్తలే వారధులు
- రాష్ట్ర భవిష్యత్తు కోసం కష్టపడుతున్న చంద్రబాబు మనకు నిత్య స్ఫూర్తి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**కోవూరు, మేజర్‌న్యూస్ :** మహానేత స్వర్గీయ ఎన్టీఆర్ ఆత్మీయ ఆశీర్వాదాలతో చంద్రబాబు నాయకత్వంలో యువనేత మంత్రి లోకేష్ ప్రేరణతో తెలుగుదేశం పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్లడంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పిలుపునిచ్చారు. కోవూరు నియోజకవర్గ కేంద్రంలోని రుక్మిణి కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ గ్రామ, మండల అధ్యక్షులు, యూనిట్, క్లస్టర్, బూత్ కమిటీల కన్వీనర్లు, పార్టీ అనుబంధ విభాగాలలో పదవులు పొందిన నాయకులచే ఆమె ప్రమాణ స్వీకారం చేయించారు. పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, స్థానిక నాయకులు కార్యకర్తలతో తెలుగుదేశం పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రత్యేకంగా రూపొందించిన టీడీపీ కేక్ కట్ చేశారు. అనంతరం స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. మా తల్లికి మల్లెపూల దండ గేయంతో ప్రారంభమైన కమిటీల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ముందుగా అన్న ఎన్టీఆర్‌తో కలిసి 1983 నుంచి పార్టీకి సేవలందించిన సీనియర్ కార్యకర్తలు, నాయకులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని పాత నాయకులు, కొత్తగా పదవులు స్వీకరించిన మండల అధ్యక్షులను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఘనంగా సన్మానించారు. కొత్తగా బాధ్యతలు స్వీకరిస్తున్న గ్రామ, మండల, అనుబంధ కమిటీలలో వివిధ పదవులు పొందిన నాయకులకే టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. తెలుగు జాతి ఆత్మ గౌరవమే లక్ష్యంగా సమాజ సేవ కోసం అన్న స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీకి పునాదులు వేశారనన్నారు. నాటి నుంచి నేటి వరకు అంకితభావం కలిగిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ బలమన్నారు. అధినేతకు ఓటరుకు మధ్య కార్యకర్తలే వారధులన్నారు. పదవులనేవి కార్యకర్తల సమర్ధతకు దక్కిన గుర్తింపని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయిలో తెలుగుదేశం పార్టీ కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజల కోసం పని చేసి భవిషత్తులో నాయకులుగా రాణించాలని ఆమె ఆకాంక్షించారు. మహానేత స్వర్గీయ ఎన్టీఆర్ ఆత్మీయ ఆశీర్వాదాలతో చంద్రబాబు నాయకత్వంలో యువనేత మంత్రి లోకేష్ ప్రేరణతో తెలుగుదేశం పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్లడంలో కొత్తగా బాధ్యతలు స్వీకరిస్తున్న నాయకులు కీలకమైన పాత్ర పోషించాలన్నారు. మన అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో యువనేత లోకేష్ సూచనలతో నేను కూడా ఇకపై వారానికి ఒకరోజు పబ్లిక్ గ్రీవెన్స్ నిర్వహిస్తానని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి వెల్లడించారు. పార్టీలో పదవులు స్వీకరించిన ప్రతి నాయకుడు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ మన పార్టీ సిద్ధాంతాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె స్థానిక నాయకులకు దిశానిర్దేశం చేశారు. వారానికోరోజు పార్టీ కోసం కేటాయించాలని, గ్రామ పరిధిలో



సచివాలయ సిబ్బందితో కలిసి స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆమె కార్యకర్తలకు సూచించారు. గ్రామ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలు ఏవైనా వుంటే నా దృష్టికి తీసుకొని రావాలని కోరారు. మనందరి మార్గదర్శి, విజన్ ఉన్న నాయకుడు, రాష్ట్ర భవిష్యత్తు కోసం కష్టపడుతున్న చంద్రబాబుని మనం స్ఫూర్తిగా తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యకర్తే అధినేత అన్న యువ నాయకులు మంత్రి లోకేష్ బాబు కార్యాచరణ మనందరికీ ప్రేరణ కావాలని సూచించారు. బూత్ కన్వీనర్ నుంచి ప్రతి యూనిట్, ప్రతి క్లస్టర్ ఇన్‌చార్జ్ ప్రజలతో మమేకమై వారి సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కారం చూపడంలో చొరవ చూపాలని కోరారు. పార్టీ కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజల కోసం పని చేసి భవిషత్తులో నాయకులుగా రాణించాలని ఆమె స్థానిక నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకులు పుల్లారెడ్డి, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, పెన్నా డెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, జొన్నవాడ ఆలయ ఛైర్మెన్ తిరుమూరు సుధాకర్ రెడ్డి, బుచ్చిరెడ్డి పాళెం మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, సీనియర్ నాయకులు జివిఎన్ శేఖర్ రెడ్డి, ఇంతా మల్లారెడ్డి, ఎంపీపీ తుమ్మల పార్వతి, కోవూరు సర్పంచ్ యాకసిరి విజయ నియోజకవర్గ పరిధిలోని 5 మండలాలకు చెందిన కొత్త, పాత టీడీపీ అధ్యక్షులు టీడీపీ గ్రామ, అధ్యక్షులు, యూనిట్, క్లస్టర్, బూత్ కమిటీల కన్వీనర్లు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

# వ్యవస్థలను నిర్వీర్యం చేయడం బాబు నైజం

- మెడికల్ కాలేజీల ప్రవేటీకరణను అడ్డుకుంటాం
- ఆత్మకూరులో భారీ ర్యాలీ, వినతిపత్రం
- మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ప్రజలకు వ్యవసాయం, విద్య, వైద్యం సక్రమంగా అందించాలన్న సంకల్పంతో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిలు తీవ్రంగా కృషిచేయగా రాష్ట్ర చరిత్రలో అత్యధికకాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు మాత్రం ఆ వ్యవస్థలను నిర్వీర్యం చేసేలా పాలన సాగిస్తున్నారని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. జగన్మోహన్‌రెడ్డి పిలుపుమేరకు మెడికల్‌కాలేజిల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆత్మకూరులో మేకపాటి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, సంతకాల సేకరణ, ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందించే కార్యక్రమాలను నిర్వహించారు. మెడికల్ కాలేజిలను కూటమి ప్రభుత్వం ప్రవేటుపరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ వారు ప్రజా ఉద్యమంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. స్తానిక మున్సిపల్ బస్టాండు వద్ద నుండి ఆర్డీవో కార్యాలయం వరకు విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి నుండి విచ్చేసిన వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో భారీగా ర్యాలీ నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయంలో ఒక వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విక్రమ్‌రెడ్డి కూడా సంతకం చేశారు. ఈసందర్భంగా విక్రమ్‌రెడ్డి, ర్యాలీనుద్దేశించి ప్రసంగించడంతోపాటు విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమాన్ని పట్టణ వైసిపి అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి పర్యవేక్షించారు. విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ.. వైద్యవిద్యను అభ్యశించాలనుకునే పేద విద్యార్థులకు కూటమి ప్రభుత్వం పిపిపి విధానంద్వారా అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పేదలకు వైద్యం, వైద్యవిద్య చేరువచేయాలన్న లక్ష్యంతో జగన్మోహన్‌రెడ్డి 17మెడికల్‌కాలేజిలను మంజూరు చేయించి నిర్మాణాలను ప్రారంభించగా ఐదుకాలేజిల నిర్మాణాలు పూర్తయి అడ్మిషన్లు కూడా జరుగుతున్నాయన్నారు. పులివెందుల, పాడేరు మెడికల్‌కాలేజిల పనులు కూడా పూర్తికాగా నిర్ధేశించుకున్న ప్రణాళిక ప్రకారం 2024-25లో తరగతులు కూడా ప్రారంభం కావాల్సి ఉందని ఆయన వెల్లడించారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక 50ఎకరాల విస్తీర్ణంలో ఉండే మెడికల్‌కళాశాలలను ఎకరా 100రూపాయలకే ప్రవేటుకు దారాదత్తం చేయాలని చూస్తున్నారని, అలారెండు దశల్లో 10మెడికల్ కళాశాలలను ప్రవేటీకరించాలని నిర్ణయిం చుకున్నారని, 10నూతన మెడికల్ కళాశాలలను అప్పనంగా తమవారికి కట్టబెట్టజూస్తున్నారని విక్రమ్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో మెడికల్ కళాశాలల వ్యయం 5వేలకోట్లు వ్యయం చేస్తే చాలని, ప్రభుత్వం ఆదిశగా ఆలోచనచేయకుండా పిపిపి పేరుతో ఏకపక్షంగా ప్రవేటీకరణకు నిర్ణయం తీసుకున్నారని ఆయన ధ్వజమెత్తారు. గతంలో గోవా, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు మెడికల్ కళాశాలల పిపి విథధానం గురించి ఆలోచించి తీవ్ర ప్రజావ్యతిరేకతతో ఆపద్ధతికి వెనక్కుతగ్గాయని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం కూడా వెనక్కుతగ్గేంతవరకు ప్రజలతో కలిసి ప్రజా ఉద్యమం సాగిస్తామని, గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. తమ ఉద్యమాలకు ప్రజలనుండి విశేషస్పందన లభిస్తుందన్నారు. ప్రభుత్వం పీపీపీ విధానం యోచనను విరమించుకోవాలని, వైద్యవిద్య, వైద్యాన్ని పేదప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు.

## గ్రామస్థాయినుండి ఉద్యమకార్యాచరణ

మెడికల్ కాలేజీల ప్రవేటీకరణకు నిరసనగా వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు గ్రామస్తాయి నుండి ఉద్యమ కార్యాచరణ రూపొందించామని, అందులోభాగంగా సంతకాల సేకరణ చేస్తుండగా ప్రజలనుండి విశేషస్పందన లభిస్తుందని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు లక్ష్యం మేరకు సంతకాలను సేకరించిన నాయకులు, కార్యకర్తలను ఆయన అభినందిస్తూ వాటిని విక్రమ్‌రెడ్డి స్వీకరించారు. ఇంకా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి తాము చేపట్టిన సంతకాలసేకరణకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 50వేల సంతకాల సేకరణ





లక్ష్యం కాగా ఇప్పటివరకు 35వేల సంతకాలను తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు సేకరించారని వివరించారు. ఈనెల 20వ తేదీలోగా మిగతా సంతకాలను కూడా సేకరిస్తామన్నారు. ప్రభుత్వం మెడికల్ కాలేజిలను ప్రవేటీ కరణ యోచన విరమించుకునేంతవరకు దశలవారీ పోరాటాన్ని ఉధృతం చేస్తామని విక్రమ్‌రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, మున్సిపల్ విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, వైసిపి ఎస్‌సిసెల్ రాష్ట్ర కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, ఏఎస్‌పేట, అనంతసాగరం మండలాధ్యక్షులు బోయళ్ళ పద్మజారెడ్డి, పెయ్యల సంపూర్ణమ్మ, ఆత్మకూరు, ఏఎస్‌పేట, మర్రి పాడు, చేజర్ల జెడ్పిటిసి మెంబర్లు పెమ్మసాని లక్ష్మీప్రసన్న, పందిళ్లపల్లి రాజేశ్వరమ్మ, మల్లు సుధాకర్‌రెడ్డి, పీర్లపార్ధసారథి, సంగం, మర్రిపాడు మండల మాజీ అధ్యక్షులు గంగవరపు శ్రీనివాసులునాయుడు, కంఠాబత్తిన రఘునాథరెడ్డి, కౌన్సిలర్లు కొండా స్వరూపారాణి, నోటి విజయజ్యోతి, సయ్యద్ నౌషాద్‌బేగమ్, తుమ్మల త్రివేణి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పులిమి రమేష్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు చిట్టెం శ్రీనివాసులు, బి.జనార్ధన్‌రెడ్డి ఆత్మకూరు పట్టణ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, అనంతసాగరం మండల వైసిపి అధ్యక్షుడు బిజివేముల పిచ్చిరెడ్డి, మర్రిపాడు మండల వైసిపి అధ్యక్షుడు చెన్ను వెంకటేశ్వరరెడ్డి, సంగం మండల వైసిపి అధ్యక్షుడు పులగం శంకర్‌రెడ్డి క్రిస్టియన్‌మైనారిటీ విభాగం అధ్యక్షుడు నందవరం ప్రతాప్, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, ప్రచార విభాగం అధ్యక్షుడుగా అంబటి కృష్ణారెడ్డి, ఇంటలెక్చువల్ ఫోరమ్ అధ్యక్షుడుగా అంబవరపు కోటిరెడ్డి, బూత్‌కమిటీవిభాగం అధ్యక్షుడుగా సిద్ధం రెడ్డి మోహన్‌రెడ్డి, వైసిపి నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, సయ్యద్ జమీర్‌బాషా, నందవరం ప్రసాద్, పర్వీన్, కల్పన, సుమలత, పలువురు వైసిపి నాయకులు, కార్యర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ ర్యాలీ





**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సర్వేపల్లి నియోజకవర్గం వెంకటాచలం మండల కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ప్రజా ర్యాలీ జరిగింది. వేలాదిమంది పాల్గొనడంతో మండలం జనసంద్రంగా మారింది. మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి కాకాణి పూజిత నేతృత్వంలో సర్వేపల్లి రోడ్డునుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం నేతలు తహశీల్దార్ శ్రీనివాసులుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైయస్సార్ జగన్‌మోహన్ రెడ్డి పేద విద్యార్థుల కోసం రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేశారు. కానీ చంద్రబాబు వాటిలో 10 కాలేజీలను ప్రైవేటు పరం చేయడం ప్రజల ఆకాంక్షలకు విరుద్ధం. పేదలకు విద్య, వైద్యం అందించాలనే జగన్ సంకల్పాన్ని ప్రజలు గౌరవిస్తున్నారని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు లేని జిల్లాల్లో కొత్త కళాశాలలను ఏర్పాటు చేసి, వాటికి అనుబంధంగా ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేశారు. పేదల ఆరోగ్యం, విద్య హక్కులపై చంద్రబాబు చేస్తున్న దాడిని ప్రజలు అంగీకరించరు. ప్రభుత్వమే మెడికల్ కాలేజీలను నడపాలని ప్రజల డిమాండ్, అని స్పష్టం చేశారు. సర్వేపల్లి నియోజకవర్గంలో కోటి సంతకాల సేకరణ ఉద్యమం కొనసాగుతోందని, ఇప్పటివరకు సుమారు లక్ష మంది ప్రజలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు చేశారని గోవర్ధన్ రెడ్డి వెల్లడించారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత, వైఎస్‌ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకట శేషయ్య, ఐదు మండలాల నాయకులు మోహన్ నాయుడు, మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, శంకరయ్య గౌడ్, బొమ్మిరెడ్డి హరి గోపాల్‌రెడ్డి, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బూత్ కన్వీనర్ల, కో-కన్వీనర్ల ప్రమాణ స్వీకారం

### పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా : ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సూచనలతో ఉదయగిరి నియోజకవర్గంలో టీడీపీ బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం బుధవారం వింజమూరు ప్రధాన టీడీపీ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమమునకు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అధ్యక్షత వహించగా, నియోజకవర్గంలోని 8 మండలాల ప్రధాన నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, మహిళా నాయకులు, వేలాదిమంది కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. 'తెలుగుదేశం పార్టీ అనేది కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదనీ, ఇది లక్షలాది మంది కార్యకర్తల ఆశయాలు, ఆత్మీయతలు మిళితమైన పార్టీ అని, పార్టీ కోసం ఎన్నో కష్టాలు పడిన ప్రతి ఒక్క కార్యకర్తకు, ప్రతి నాయకుడికి తగిన గుర్తింపు, గౌరవం దక్కేలా కృషి చేస్తాను' అని హామీ ఇచ్చారు. 'కార్యకర్తలే పార్టీకి అండదండని, వారే పార్టీకి నిజమైన సైనికులనీ, వారు ప్రజల్లో పార్టీ పతాకాన్ని ఎగురవేస్తున్నారని పదవులు పొందిన నాయకులు ఆ పదవులను అలంకారప్రాయంగా కాకుండా ప్రజాసేవా సాధనంగా చూడాలని ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి' అని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామం వరకు తెలుగుదేశం పతాకం ఎగురవేయడం, ప్రజలకు పార్టీ తీరుతెన్నులు చేరవేయడం మనందరి బాధ్యత. మన సమష్టి కృషితో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుంది' అని కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఏ సమస్య వచ్చిన అందుబాటులో ఉంటాను : టీడీపీ అధ్యక్షులు చెన్ను



**రాపూరు, మేజర్‌న్యూస్ :** మండల ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ మండల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని రాపూరు మండల టీడీపీ నూతన అధ్యక్షులు చెన్ను అశోక్ రెడ్డి స్పష్టం చేశారు. రాపూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడిగా యువనేత చెన్ను అశోక్‌రెడ్డిని టీడీపీ అదిష్టానం నియమించింది. ఆయనతోపాటు మరో 10 మంది సభ్యులతో కూడిన మండల పార్టీ కమిటీని కూడా పార్టీ అధిష్టానం ఏర్పాటు చేసింది. ఈ మేరకు బుధవారం వెంకటగిరి పట్టణంలోని ఎస్ఆర్ఎల్ కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సమక్షంలో రాపూరు మండల తెలుగుదేశంపార్టీ నూతన అధ్యక్షులుగా యువనాయకులు చెన్ను అశోక్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసి పదవి బాధ్యతలు స్వీకరించారు. అదేవిదంగా మండల ఉపాధ్యక్షులుగా గండపనేని మధునాయుడు, ప్రధాన కార్యదర్శిగా మూరంరెడ్డి మధుసూదన్ రెడ్డి, కార్యనిర్వాహణ కార్యదర్శులుగా తాటి శ్రీనివాసులు, పఠాన్ చాన్ బాషా, షేక్ అర్షద్, కార్యదర్శులుగా పిల్లకదుపు నరేంద్ర, చిలువూరి రమణమ్మ, కూనిపోగు కన్నయ్య, ట్రెజరర్‌గా కొండ్లపూడి శివారెడ్డి తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మండల టీడీపీ కమిటీ నాయకులు, సభ్యులు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించిన యువ నాయకులు చెన్ను అశోక్‌రెడ్డి మాట్లాడుతూ.. దివంగత నాయకులు రాపూరు మండల మాజీ ఎంపీపీ తన తండ్రిగారైన చెన్ను బాలకృష్ణారెడ్డి ఆశయాలకు అనుగుణంగా ఎల్లప్పుడూ ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ రాపూరు మండల అభివృద్ధికి తన స్వీయు బాధ్యతగా పనిచేస్తానని, తనపై ఎంతో నమ్మకం ఉంచి మండల పార్టీ బాధ్యతలు అప్పగించిన స్థానిక శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. స్థానిక ఎమ్మెల్యే లక్ష్యాలకు అనుగుణంగా పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకు ఏ సమయంలోనైనా ఎటువంటి సమస్య వచ్చిన అన్నివేళలా అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు చెన్ను అశోక్ రెడ్డి హామీ ఇచ్చారు. మండల పార్టీ అధ్యక్షులుగా నియామకంలో సహకారం అందించిన రాష్ట్ర, జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకత్వానికి నాయకులకు జిల్లా మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, పెంచలకోన దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ అధ్యక్షులు చెన్ను తిరుపాల్ రెడ్డి తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని చెన్ను అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. తమ అభిమాన నాయకులు మాజీ ఎంపీపీ చెన్ను బాలకృష్ణారెడ్డి తనయులు చెన్ను అశోక్ రెడ్డి రాపూరు మండల టీడీపీ అధ్యక్షులుగా నియామకం కావడంపై చెన్ను అభిమానులతో పాటు మండలంలోని టీడీపీ వర్గాలు, అన్నివర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఇళ్ల పట్టాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం చేపట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 పథకంలో భాగంగా కావలి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 342 ఇల్లు మంజూరయ్యాయి. ఈ పథకం కింద మంజూరైన లబ్ధిదారులకు పట్టాలను బుధవారం బుడమగుంట, 17వ వార్డులో ఎస్టీ కాలనీలో ఇళ్లపట్టాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు అవార్డు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఇళ్ల పట్టాలను అందజేశారు. అలాగే మంజూరైన ఇంటి స్థలాలకు ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తానని ఎమ్మెల్యే కావ్య హామీ ఇచ్చారు. లబ్ధిదారులు తమ పట్టాలతో సంతోషం వ్యక్తపరిచారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వార్డు ఇన్చార్జిలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రెవెన్యూ లేఔట్‌ను పరిశీలించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 17వ డివిజన్ ప్రాంతంలో బుధవారం పర్యటించారు. డివిజన్ పరిధిలోని పినాకిని రెవెన్యూ లేఔట్‌ను కమిషనర్ పరిశీలించారు. సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న భవనానికి సంబంధించి నిర్మాణ అనుమతులను తనిఖీ చేశారు. స్థానికంగా ఉన్న మెగా డ్రైను కాలువను కమిషనర్ పరిశీలించి, కాలువలో పూడికతీత పనులను శానిటేషన్ విభాగం సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ విజయభాస్కర్ రెడ్డి, నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఈఈ అనిల్ కుమార్, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ మోడల్ పాఠశాల విద్యార్థులకు పోటీలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని రామ్మూర్తిపేట శిరిడి సాయిబాబా ఆలయం సమీపంలో ఉన్న ఫోర్ పథకం కింద దత్తకు తీసుకున్న మున్సిపల్ మోడల్ స్కూలులో ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులకు కలయిక కళ్యాణ మండపంలో నవంబర్ 14న బాలల దినోత్సవం సందర్భంగా వివిధ రకాల పోటీలను నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని బి.సాయి కుమారి ఆధ్వర్యంలో పరుగు పందెం, నిమ్మకాయబి స్పూన్, మ్యూజికల్ చైర్ తదితర పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణీతగా టీచర్ రజినీకాంత్, ఎం.కవిత న్యాయ నిర్ణయతులుగా వ్యవహరించారు. పాటలు పోటీ ఉమా శర్మ, లావణ్య నిర్ణయతలుగా వ్యవహరిస్తూ వీటిని నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు బాలల దినోత్సవం నందు పాఠశాలలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల కే.రాజ్యలక్ష్మి, కే.దొరసానమ్మ, ఎన్.సాయి కుమారి, జి.మేరీమంజుల తదితరులు పాల్గొన్నారు.

## చేబ్రోలుకు అభినందనల వెల్లువ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జ్‌గా నియమితులైన చేబ్రోలు వసంతరావుకు మండల తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు నుండి అభినందనలు వెల్లువెత్తాయి. తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో తాజా మాజీ ఎమ్మెల్యేలు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్‌లు వసంతరావును అభినందించారు పార్టీలో మొదట నుండి కష్టపడిన కార్యకర్త నుండి నాయకులు వరకు సమచిత స్థానం కల్పించడమే పార్టీ ముఖ్య ఉద్దేశం అన్నారు. పార్టీ పదవులు పొందిన ప్రతి ఒక్కరూ పార్టీ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించి గొప్ప నాయకులుగా ఎదగాలని సూచించారు వసంతరావు తెలుగుదేశం పార్టీకి ఆది నుండి విధేయుడుగా ఉంటూ పార్టీ అభివృద్ధికి అనేక సేవలు అందించారు. భవిష్యత్తులో కూడా పార్టీకి మరి ఎంతో సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా వసంతరావు మాట్లాడుతూ.. తనకు ఈ పదవి అలంకరింపజేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి మండల తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

## జనసేన పార్టీ సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా నెల్లూరు జిల్లాలోని జనసేన పార్టీ కార్యాలయం (గోమతి నగర్)లో నిర్వహిస్తున్న 'జనవాణి' కార్యక్రమం నిరంతరంగా, విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమం గత 18 నెలలుగా ప్రతి వారంలో బుధవారం, శనివారం నిర్వహించబడుతోంది. జిల్లా ప్రజలకు ఒక వేదికగా నిలుస్తోంది. ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని జనసేన పార్టీ సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా నూనె మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లా ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 'మీ సమస్యల మీద ఈ కార్యక్రమానికి వచ్చి అర్జీలు సమర్పిస్తే, ఆ అర్జీలను పరిష్కరించడానికి కృషి చేస్తామని' ఆయన హామీ ఇచ్చారు. సమస్యలు ఉన్న ప్రజలు ప్రతి బుధవారం మరియు శనివారం జనసేన కార్యాలయానికి వచ్చి తమ అర్జీలను అందజేయాలని ఆయన కోరారు. ఈ జనవాణి కార్యక్రమంలో యేటూరి రవికుమార్, పెయ్యల పవన్ కుమార్, హర్ష తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఢిల్లీలో పేలుళ్ల కేసులో.. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి



## ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఈనెల 10వ తేదీ ఢిల్లీ మహానగరంలో ఎర్రకోట పక్కనే జరిగినటువంటి బాంబు పేలుళ్ల కేసులో ప్రాణాలు కోల్పోయిన మృతుల సంఖ్య 13 కు చేరిందని ఆ పేలుళ్లకు సంబంధించిన ఉగ్రవాదులను కేంద్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.లీలా మోహన్ నందిపోగు రమణయ్య రామకోటయ్య భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ రాజధాని ఢిల్లీ నగరంలోని ఇటువంటి పేలుళ్లు జరుగుతూ ఉంటే మారుమూల ప్రాంతంలో శాంతి భద్రతలు ఎలా కల్పించగలరో కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేయాలని ఢిల్లీ నగరానికి చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలలో అనేక పేలుడు పదార్థాలు తుపాకులు బయటపడడం నెట్వర్క్ సమస్థల ద్వారా చూస్తుంటే చాలా తీవ్రమైనటువంటి చర్యలకు పాల్పడే దానికి ఉగ్రవాదులు ప్రయత్నం చేసినట్లు తెలుస్తుందని దీనిని కేంద్ర ప్రభుత్వం యొక్క నిఘా సంస్థలు ఎందుకు పసిగట్ట లేకపోయారో కేంద్ర ప్రభుత్వ పెద్దలు సమాధానం చెప్పాలని కోరారు అదేవిధంగా నక్సలైట్లను ఉక్కుపాదంతో అణచివేస్తామని చెప్పే హోం మంత్రి అమిత్ షా ఉగ్రవాదులను ఎందుకు అనచలేకున్నారో పునరాలోచించుకోవాలని మోడీ అమిత్షాల ద్వయం ఉగ్రవాదులను ప్రేరేపిస్తుందా లేక అణచివేయడానికి ప్రయత్నిస్తుందో అర్థం కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు దేశ రాజధానికి చిహ్నమైన ఎర్రకోట పక్కనే ఇంతమంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరం అని దీనిపైన ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం సీరియస్గా ఆలోచించి నిఘాసంస్థలను అలెర్ట్ చేసి ఉగ్రవాదులను కఠినంగా శిక్షించి వాళ్ళని కోర్టు ముందు నిలబెట్టి ఇటువంటి ఘటన మరలా జరగకుండా చూసే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పై ఘటనలన్నీ చూస్తుంటే కేంద్ర ప్రభుత్వ నిఘా సమస్యలన్నీ నిద్రావస్థలో ఉన్నాయని వీటిని సరిగ్గా పని చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తుందో సమాధానం చెప్పాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఘటనలో ప్రాణాల కోల్పోయిన వారందరినీ కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని వారి కుటుంబా లను సంరక్షించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి.జిలాని ఖాన్, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి గుది విజయ్ కుమార్, నాయకులు తల్లు శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీకి పూర్వ వైభవం తీసుకుని వస్తా : కన్వీనర్ చింతల శీను



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సీతారామపురం మండల తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకుని వస్తానని మండల కన్వీనర్ చింతల శీను తెలి పారు. బుధవారం కన్వీనర్‌గా బాధ్యతలు చేపట్టిన చింతల శీను సీతారాం పురం బస్టాండ్ సెంటర్లో భారీగా ర్యాలీ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు బాణాసంచా కాలుస్తూ బస్టాండు సెంటర్లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చింతల శీను మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ కంచుకోట సీతారాంపురం మండలం అని తెలిపారు. గతంలో మండలంలోని 14 పంచాయతీలలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే 13 పంచాయతీలను తెలుగుదేశం పార్టీ గెలిచిందని గుర్తు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండల జడ్పిటిసి, మండల పరిషత్ అధ్యక్షులు, ఏడు ఎంపీటీసీలు, 14 పంచాయతీలలో సర్పంచ్ పదవులను తెలుగుదేశం పార్టీ గెలుచుకుంటుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ జండా మోసిన ప్రతి తెలుగుదేశం కార్యకర్తకు న్యాయం జరగేల చూస్తానని హామీ ఇచ్చారు. కులాలకు అతీతంగా, అన్ని కులాల వారిని కలుపుకొని పోయి, మండలంలో తెలుగుదేశం పార్టీ బలమైన శక్తిగా ఎదిగేలా చూస్తానని తెలి పారు. మండలంలో మిత్రపక్షాలైన జనసేన నాయకులను, బీజేపీ నాయకు లను కలుపుకొనిపోతానని తెలిపారు. మండల సొసైటీ చైర్మన్ సోమన బోయిన రాజశేఖర్, సర్పంచులు కొడవటి కంటి భాగ్య కుమారి, గాజులపల్లి చంద్రారెడ్డి, ముత్తూరు వెంకటసుబ్బయ్య, ఆదెయ్య, తమ్మిశెట్టి వెంకట సుబ్బమ్మలతో ఎప్పటికప్పుడు చర్చించి ముందుకు పోతానని తెలిపారు. మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కప్ప ప్రభాకర్ రాజు, వెంగలశెట్టి వెంకటేశ్వర్లు, ముత్తంశెట్టి చెన్నకేశవులుతో కలిసి మండలంలో విస్తృతంగా పార్టీ కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. తాను ఎప్పుడూ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటానని కార్యకర్తలకు ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే తనకు తెలియజేయాలని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవిని అప్పచెప్పిన ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

## శ్రీనివాసులురెడ్డి పెద్దకర్మలో ఎమ్మెల్యే వేమిరెడ్డి



**కోవూరు, మేజర్‌న్యూస్ :** మాతూరు శ్రీనివాసులురెడ్డి పెద్దకర్మ కార్యక్రమం లో కోవూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు. మేమందరం కలిసి దివంగత శ్రీ మాతూరు శ్రీనివాసులు రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మాతూరు శ్రీనివాసులు రెడ్డి ప్రజల మన్ననలతో నిలిచిన స్నేహశీలి, సేవాభావం కలిగిన వ్యక్తి. ఆయన లాంటి నాయకులు లేకపోవడం తీరని లోటు అని అన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి బాధను పంచుకున్నాను. కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం, ఓర్పు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను.

## గౌతమ్‌ని ఆశీర్వదించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక గాయత్రీ నగర్ లో నివాసం ఉంటున్న కావలి తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబుబి ధనలక్ష్మి కుమారుడు గౌతమ్ నలుగు కార్యక్రమం బుధవారం వారి నివాసం నందు జరిగింది. ఈ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరై గౌతమును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 16న సీతారాముల వార్షికోత్సవ వేడుకలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గన్నేపల్లి పంచాయతీ మిట్టపల్లి గ్రామంలో శ్రీసీతారాముల ఆలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలను ఈనెల 16న నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ బుధవారం ఓ ప్రకటన లో పేర్కొంది. ఈ సందర్భంగా స్వామివారికి గణపతి పూజ, పుణ్యాహవ చనం, కలశస్థాపన, అభిషేకాలు, విశేష అలంకరణ తదితర పూజా కార్యక్రమాలతోపాటు స్వామివార్లకు కల్యాణోత్సవం, గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తుల సౌకర్యార్థం పలు సాంస్కృతిక, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులవ్వాలని వారు కోరారు.

## పంటల సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పంటల సాగులో రైతులు తగు సస్యరక్షణ చర్యలు చేపట్టి పెట్టుబడులు తగ్గించుకోవడంతోపాటు అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయాధికారి విజయభాస్కర్ సూచించారు. బుధవారం మండలంలోని కొండాయపాళెం, ఉదయగిరి-1 రైతుసేవా కేంద్రాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగా హన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పంటలు సాగు చేసే ప్రతి రైతు విత్తనశుద్ధి చేపట్టాలన్నారు. పంటల సాగులో రసాయనిక ఎరువుల మోతాదు తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడాలన్నారు. సాగులో పంట లను పరిశీలించి రైతులకు తగు సూచనలు, సలహాలు అందజేశారు.

## యువతి అదృశ్యంపై ఫిర్యాదు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని కొండాయపాళెం పంచాయతీ వెంకట్రావుపల్లి గ్రామానికి రావినూతల నవ్య అదృశ్యమైనట్లు తండ్రి వెంకటేశ్వర్లు బుధవారం ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవ్య స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతుందన్నారు. మంగళ వారం కళాశాలలో పరీక్ష రాసేందుకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదన్నారు. తల్లిదండ్రులు ఆమెకు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ అని వస్తుందన్నారు. స్నేహితులను, బంధువులను విచారించినా ప్రయోజనం లేకపోవడంతో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారన్నారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసు న్నామని ఆయన తెలిపారు.

## విశ్రాంత ఉపాధ్యాయుని మృతికి సంతాపం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెం బాలుర గురుకుల పాఠశాలలో డ్రాయింగ్ మాస్టర్గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన షేక్ నజిమొహిద్దీన్, ఆయన కుమారుడు, పాఠశాల పూర్వ విద్యార్థి ముజాహిద్దీలు మంగళవారం నెల్లూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. ఈ సం దర్భంగా బుధవారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి మృతికి కొద్దిసేపు మౌనం పాటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## అత్యుత్తమ వైద్యసేవలు



**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి వివిధ వ్యాధులపై వస్తున్న రోగులకు అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని అన్ని విభాగాలకు సంబంధించిన వైద్యులు రోగులను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన వైద్య సేవలను సకాలంలో అందిస్తున్నారు. ఇటీవల కాలంలో రాపూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో కంటిచూపు సమస్యలకు సంబంధించి డాక్టర్ నర్మదా దేవి మంచి వైద్యసేవలు అందిస్తున్నారు. ఇటీవల కాలంలో కంటిచూపుకు సంబంధించిన రోగులు ఆసుపత్రికి అధిక సంఖ్యలో వస్తున్న నేపథ్యంలో రోగులను డాక్టర్ నర్మదాదేవి పరిశీలించి అవసరమైన వైద్య సేవలు సకాలంలో అందిస్తున్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో మంచి వైద్య నిపుణులతో పాటు సిబ్బంది కూడా రోగులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది.

# ఎల్ఆర్ఎస్, బీపీఎస్‌పై విస్తృతంగా అవగాహన కల్పించండి

## ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కమిషనర్ నందన్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కమీషనర్ వైఓ నందన్ ఆధ్వర్యంలో పట్టణ ప్రణాళిక విభాగం వారితో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎల్ఆర్ఎస్, బీపీఎస్ లేఅవుట్సు గురించి స్థానిక ఎల్టీపీలు బిల్డర్లుకు అవగాహన, సందేహాల నివృత్తి కార్యక్రమం చేపట్టారు. ఎల్ఆర్ఎస్, బీపీఎస్ లేఅవుట్సు వాటి గురించి ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పించాలనీ, రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందాలి తద్వారా పట్టణం అభివృద్ధి చెందుతుంది. రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆలోచనలతో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఎల్ఆర్ఎస్, బీపీఎస్ ద్వారా కార్పొరేషన్‌కు ఆదాయం చేకూరేలా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా తెలియజేశారు.



అలాగే కొంతమంది బిల్డర్లు లైసెన్సులు టెక్నికల్ పర్సన్స్ సందేహాలకు కమీషనర్ వైఓ నందన్ సమాధానాల ద్వారా నివృతి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, సిటీ ప్లానర్ హిమబిందు డిప్యూటీ సిటీ ప్లానర్ రఘునాధ రావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు వేణు, మురళి, లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ బిల్డర్లు టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదాలపై దృష్టి సారించండి

## ప్రయాణీకుల క్షేమం కోరండి : ట్రాఫిక్ పోలీస్‌కు జిల్లా జడ్జి సూచన



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో రోజు రోజుకు పెరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్‌ను నిరంతరం క్రమబద్ధీకరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ సంబంధిత పోలీస్ అధికారులకు సూచించారు. బుధవారం తన ఛాంబర్‌లో జరిగిన సమావేశంలో న్యాయమూర్తి శ్రీనివాస్ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కే.వాణి, బార్ అసోసిషన్ అధ్యక్షులు అయ్యప రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నందన్, ట్రాఫిక్ డిఎస్పీ, సౌత్ ట్రాఫిక్ సీఐ తదితర ఉన్నతాధికారుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. జిల్లాలో ప్రతిరోజూ ఎక్కడో ఓచోట భారీ ప్రమాదాలు జరుగుతున్నాయని ఇందువల్ల ఆస్తి నష్టంతోపాటు ప్రాణ నష్టం జరుగుతోందని ఇది క్షేమం కాదని న్యాయమూర్తి పేర్కొన్నారు. ట్రాఫిక్ సిబ్బందిని పెంచి నిరంతరం వారిని విధులలో అలసత్వం ప్రదర్శించకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరించాలని న్యాయమూర్తి శ్రీనివాస్ సూచించారు మోటారు వాహన ప్రమాదాల వల్ల ఒక వ్యక్తి ప్రాణం కోల్పోతే ఆ విలువ కుటుంబ సభ్యులకి తెలుస్తుందని వ్యక్తి చనిపోతే ఆ కుటుంబం చిన్నాభిన్నం అవుతుందని న్యాయమూర్తి పేర్కొన్నారు. తిరుపతి శబరిమలై వెళ్ళే భక్తులు కూడా ప్రయాణాలు జాగ్రత్తగా ప్లాన్ చేసుకుని క్షేమంగా తిరిగి రావాలని న్యాయమూర్తి సూచించారు.

# మెడికల్ కళాశాలల ప్రవేటీకరణ దారుణం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రవేటీకరించడం దారుణమని నియోజకవర్గ వైసీపీ నాయకుడు మేకపాటి అభినవ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మెడికల్ కళాశాలల ప్రవేటీకరణను వ్యతిరేకిస్తూ పట్టణంలోని ఆనకట్ట వద్ద గల వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం అక్కడ నుంచి పాత బస్టాండ్ మీదుగా తహసీల్దారు కార్యాలయం వరకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి నినాదాలతో కూడిన నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భం గా విలేఖరులతో మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం విద్యా, వైద్యరంగాలకు అధిక ప్రాధాన్యతిచ్చిందన్నారు. అందులో భాగంగానే పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాట కొచ్చేందుకు రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసింది. ప్రస్తుత ప్రభుత్వం రూ.5 నుంచి 6వేల కోట్లు ఖర్చు చేస్తే కళాశాలలన్నీ అందుబాటులోకి వచ్చి పేద లకు వైద్య విద్య దగ్గరవుతుందన్నారు. కావున ప్రభుత్వం వెంటనే పీపీపీ విధానాన్ని రద్దు



చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్‌లు కొండా రాజగోపాల్రెడ్డి, సుబ్బారెడ్డి, వాసుదేవరెడ్డి, తిరుపతి నాయుడు, శ్రీనివాసులు, కాటం రవీంద్రారెడ్డి, వంశీ వైసీపీ నాయకులు అలీఅహ్మద్. దస్తగిరిఅహ్మద్, ఎంఎ సలీం, అక్కిభాస్కర్రెడ్డి, షంషీర్, శ్రీనివాసులరెడ్డి, తిరుపతి రెడ్డి, నరసింహులు, వీరారెడ్డి, గురవయ్య కారుదుంప రమణ,రామయ్య తది పాల్గొన్నారు.

# మున్సిపల్ తెలుగుదేశం ప్రతినిధుల ప్రమాణస్వీకారం నేడే : తుమ్మల



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో తెలుగుదేశం పార్టీ వివిద విభాగాల ప్రతినిధులుగా ఎంపికైనవారు గురువారం ఉదయం 10గంటలకు ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉందని పట్టణ టీడీపీ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని త్రికోటేశ్వర కళ్యాణమండపంలో ఈ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలమేరకు మున్సిపల్ పరిధిలో మున్సిపల్, క్లస్టర్, యూనిట్,వార్డు,బూత్ స్థాయిలో నియమితులైన ప్రతినిధులంతా తమ బాధ్యతలను స్వీకరించేలా ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉందని తుమ్మల పేర్కొన్నారు. పార్టీ ఆశయాలకు, పవిత్ర లక్ష్యాలకు కట్టుబడి ప్రమాణ స్వీకారం చేయాలన్నారు. ఎన్నికైన మున్సిపల్, క్లస్టర్, యూనిట్, వార్డు, బూత్ స్థాయి నాయకులందరూ ఈ కార్యక్రమానికి తరలిరావాలని, ప్రమాణ స్వీకారం చేయాలని చంద్రారెడ్డి కోరారు.

# మండల తెలుగుదేశం ప్రతినిధుల ప్రమాణస్వీకారం నేడే : చౌదరి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండల పరిధిలో తెలుగుదేశం పార్టీ వివిద విభాగాల ప్రతినిధులుగా ఎంపికైనవారు గురువారం మధ్యాహ్నం 3గంటలకు ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉందని మండల టీడీపీ అధ్యక్షుడు సుంకరపెంచలచౌదరి పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని త్రికోటేశ్వర కళ్యాణమండపంలో ఈ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలమేరకు మండల పరిధిలో మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, వార్డు, బూత్ స్థాయిలో నియమితులైన ప్రతినిధులంతా తమ బాధ్యతలను స్వీకరించేలా ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉందని చౌదరి పేర్కొన్నారు. పార్టీ ఆశయాలకు, పవిత్ర లక్ష్యాలకు కట్టుబడి ప్రమాణ స్వీకారం చేయాలన్నారు. ఎన్నికైన మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, వార్డు, బూత్ స్థాయి నాయకులందరూ ఈ కార్యక్రమానికి తరలిరావాలని, ప్రమాణ స్వీకారం చేయాలని పెంచలచౌదరి కోరారు.

# రాయల్ క్యాప్స్ నెల్లూరు సిటీ ఉపాధ్యక్షురాలుగా గాదిరెడ్డి దీపా



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రాయల్ కాప్స్ నెల్లూరు సిటీ ఉపాధ్యక్షురాలుగా గాదిరెడ్డి దీపాలను నియమించారు. ఈ మేరకు ఫౌండర్ బోళ్ల దేవి నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నరసింహ, జిల్లా మహిళా అధ్యక్షురాలు బసిశెట్టి శైలజ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే నెల్లూరు సిటీ కార్యదర్శిగా శ్రావణం రాజేశ్వరి, ముత్తుకూరు మండలం మహిళా అధ్యక్షురాలుగా శీలం సుగుణాను నియమించారు. జిల్లాలో రాయల్ క్యాప్స్‌ను మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

# పేకాట స్థావరంపై దాడి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఆనకట్ట సమీపంలో గల పాత బాణసంచా గోదాము వద్ద నిర్వహిస్తున్న జూదస్థావరంపై మంగళవారం రాత్రి ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడలో ఐదు మంది పేకాటరాయుళ్లు, రూ.5 వేలు నగదును స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపార . ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# ఎర్రగుంటలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాల యం జాతీయ సేవా పథకం యూనిట్-4 ఆధ్వర్యంలో ఎర్ర గుంట గ్రామంలో జరుగుతున్న ప్రత్యేక శిబిరం 5వరోజు విద్యా ర్థులు ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి ప్రజల్లో అవగాహన కల్పిం చారు. మధ్యాహ్నం రైజ్ స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ బి.వెంకటసుబ్బారెడ్డి, విభాగాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# నెరవేరిన పేదవాని సొంతింటి కల..



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని పేదవాని సొంత ఇంటి కల నెరవేర్చే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. పేదవాని సొంతింటి కల కార్యక్రమంలో భాగంగా వింజమూరు మండలం బుక్కాపురం గ్రామంలో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన గృహం ప్రారంభానికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో అందరికీ ఇల్లు పథకంలో భాగంగా సొంతిల్లు లేని పేదలకు ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. హామీ మేరకు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేదవారిని గుర్తించి గృహ నిర్మాణాలను నిర్మించుకునేందుకు ప్రభుత్వ రుణాలను అందించింది అన్నారు నేడు గృహప్రవేశాలకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన బిఎల్ సిపిఎంఏవై జన్మన్ పథకంలో ఇంటి నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. వాటన్నింటిలో లబ్ధిదారులు చేరి ఇంటిని సొంతం చేసుకుంటున్నా వేళలో వారి కలలు సహకారమయ్యాయి. అన్నారూ ఇల్లుఅంటే నాలుగుగోడలు కాదని అది కుటుంబ గౌరవమని కూటమి ప్రభుత్వం భావించి ఇంటి నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించామన్నారు గౌరవం సంతోషం భవిష్యత్తు భద్రత అనే నమ్మకం కలిగిందన్నారు. అందులో భాగంగానే ఈ గృహ ప్రారంభం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ సయ్యద్ ఫిరాన్ ఎంపీడీవో కే శ్రీనివాసరెడ్డి, తహసిల్దార్ హమీద్, తెలుగుదేశం మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, దాట్ల కృష్ణారెడ్డి, పి.మాల్యాద్రి కాటంరమణారెడ్డి, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ సందీప్, సిబ్బంది బాలాజీ, పోలయ్య, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ప్రైవేటీకరణ అనేది పూర్తిగా ప్రజా వ్యతిరేక నిర్ణయం



**కోవూరు, మేజర్‌న్యూస్ :** చంద్రబాబు పేద పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు ఆడుతున్నారు. నారావారి కుటుంబ వ్యాపార సామ్రాజ్యాన్ని పెంచుకునేందుకు ప్రభుత్వ సంపదను ప్రైవేట్ చేతుల్లోకి నెట్టిపెడుతున్నారు. ఇది పేదల పట్ల అన్యాయం మాత్రమే కాదు, నేరం కూడా, అన్నారు. వైయస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రతి పేద విద్యార్థి వైద్యవిద్యను కలగనివ్వాలన్న ధ్యేయంతో ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కాలేజీ అనే చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. కానీ చంద్రబాబు నాయుడు ఇప్పుడు ఆ కలను చెరిపివేయాలనుకుంటున్నారు. పేదలకు వైద్యవిద్య అందకుండా చేయాలనే దురుద్దేశంతోనే ఈ కుట్ర చేస్తున్నారు. ప్రజల డబ్బుతో నిర్మించిన కళాశాలలను నారావారి కంపెనీలకు అప్పగించడం పాపం కాదు ఏమిటి?' అని ప్రశ్నించారు. ప్రభుత్వం మెడలు వంచి అయిన సరే సాధిస్తోందన్నారు. అంత వరకు పేద విద్యార్థుల హక్కు కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆపదు. ఈ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని మేము గట్టిగా డిమాండ్ చేస్తున్నాం. వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈ నిరసన ర్యాలీలు కొనసాగుతాయి. ప్రజా మద్దతుతో ఈ దుష్ట నిర్ణయాన్ని తిప్పికొడతామని స్పష్టం చేశారు. ర్యాలీ అనంతరం కోవూరు బస్ స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన సభలో స్థానిక వైసీపీ నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో పేద పిల్లలకు ఉచిత విద్య, నాణ్యమైన వైద్య శిక్షణ అందించడం వైయస్ జగన్ లక్ష్యం. కానీ ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం ఆ విద్యను ధనవంతులకే పరిమితం చేయాలని చూస్తోంది. ఈ వ్యవస్థను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించం అన్నారు. ర్యాలీలో వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, మహిళా కార్యకర్తలు, వైద్య వర్గాల వారు పాల్గొన్నారు. 'మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ రద్దు చేయాలి', 'ప్రజా సంపదను అమ్మొద్దు', 'పేదల పిల్లలకు న్యాయం చేయాలి' అంటూ శక్తివంతమైన నినాదాలతో కోవూరు పట్టణం మార్మోగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఈ నిరసనలను మరింత వేగవంతం చేయాలని నిర్ణయించింది. ప్రజల హక్కుల కోసం, పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం ఈ పోరాటం ఆగదని వారు తెలిపారు. చరిత్రహీనుడు దేశంలో ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క చంద్రబాబు మాత్రమేనన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలు మాకు మెడికల్ సీట్లు కావలని అడుగుతుంటే వాటిని వెనక్కు పంపిన ఘనత చంద్రబాబుకు దక్కిందన్నారు. జగన్ తీసుకొన్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఉవ్వెత్తున ఎగిసిపడుతుందన్నారు. ప్రజలను చూస్తోంటే జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని తేల్చిచెప్పారు. ఈ ర్యాలీని చూస్తోంటే ప్రసన్న కుమార్‌రెడ్డి ఖచ్చితంగా అసెంబ్లీలో అడుగుపెట్టబోతున్నారన్నారు. ఆయనకు భారీ మెజార్టీ కట్టబెట్టి రాష్ట్రంలో ప్రత్యేకంగా నిలపాలని కాకానీ కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించాలనే చంద్రబాబు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కోవూరులో భారీ నిరసన ర్యాలీ ఘనంగా జరిగింది. ఈ ర్యాలీకి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన ఉద్యమ పోరాటానికి కోవూరు కేంద్రంగా నిలిచింది. కోవూరు ప్రధాన వీధుల గుండా నినాదాలతో ఊరేగిన కార్యకర్తలు, విద్యార్థులు, వైద్య వర్గాలు, ప్రజలు 'పేదలకు న్యాయం చేయాలి', 'ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించొద్దు', 'వైద్య విద్య హక్కు అందరికీ కావాలి' అంటూ జపించారు. ర్యాలీలో అన్ని మండలాల నుంచి వేలాదిగా వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# జైల్లో మాజీ మంత్రిని కలిసిన ఎమ్మెల్సీలు తలశిల, పర్వత రెడ్డి



**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సెంట్రల్ జైల్లో మాజీ మంత్రి జోగి రమేష్‌ని ఎమ్మెల్సీ తలశిల రఘురాంతో కలిసి, వైసీపీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ములాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా జోగి రమేష్‌ని కలిసి పలు విషయాలు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలకు.. ఆ పార్టీ నేతలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఈ రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తూ.. నియంతృత్వ ధోరణిలో.. వ్యవహరిస్తుందని మండిపడ్డారు. వైసీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి, వారిని జైల్లో పెట్టి నిర్బంధిస్తున్న తీరు చూస్తుంటే.. కూటమి ప్రభుత్వం ఒక నియంతృత్వ పాలన సాగిస్తూ.. పైశాచిక ఆనందం పొందుతుందన్న విషయం ప్రజలందరికీ అర్థమవుతుందన్నారు. మొదట పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నుంచి, మొన్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి అరెస్టు వరకు, ఎలాంటి సంబంధం లేని కేసులు వైసీపీ నేతలపై బనాయించి వారిని అక్రమంగా జైల్లో పెట్టి.. ఇబ్బందులకు గురిచేయడం జరుగుతుందన్నారు. ఈరోజు జోగి రమేష్‌ని కూడా సంబంధం లేని కేసులో అరెస్టు చేసి, జైల్లో పెట్టి నిర్బంధించారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో చీప్ లిక్కర్ అక్రమంగా తయారు చేసి బాటిల్ పది రూపాయలకు అమ్మడాని జోగి రమేష్ ప్రశ్నించినందుకు, ఆయనపై అదే అక్రమ కేసు బనాయించడం అత్యంత జుపుక్సాకమన్నారు. ఆరోజు స్కిల్ కేసులో చంద్రబాబుని అన్ని ఆధారాలు ఉండి అరెస్టు చేస్తే.. ఒక తండ్రిని అరెస్టు చేస్తే ఆ బిడ్డ బాధ ఎలా ఉంటుందని, లోకేష్, పవన్ కళ్యాణ్ మాట్లాడిన మాటలు గుర్తున్నాయన్నారు. ఈరోజు ఎలాంటి సంబంధం లేని కేసులో జోగి రమేష్ పేరు.. చేర్చి అక్రమంగా అరెస్ట్ చేస్తే.. ఆ కుటుంబం ఎంత.. మానసిక వేదన అనుభవిస్తుందో.. వీరికి గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఇంతఅరాచక పాలన ఎక్కడా చూడలేదన్నారు. ఈరోజు కూటమి ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు, అన్యాయాలను ప్రశ్నించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున రోడ్డెక్కి నిరసన తెలియజేయడం.. ఆ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిదర్శనమన్నారు. ఇదే వ్యవహార శైలితో.. కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తే.. ప్రజలే ఆ పార్టీ నేతలకు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# 16న కార్తీకమాసం మహా రుద్రాభిషేకం



**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా బ్రాహ్మణ సేవా సంఘాల సమితి ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీ ఆదివారం ఉదయం 7 గంటల నుంచి స్థానిక అష్టలక్ష్మి దేవస్థానం, శ్రీకృష్ణ యోగమందిరం, కొండాయపాలెం గేట్, సుజాతమ్మ కాలనీ, దర్గామిట్ట నెల్లూరు నందు కార్తీక దామోదర మహా రుద్రాభిషేకం 108 మంది బ్రాహ్మణ దంపతులచే సామూహిక షష్టిపూర్తి, బీమరథ శాంతి, శివకేశవుల కళ్యాణం, బ్రాహ్మణ వనసమారాధనం జరుగుతుందని నెల్లూరు జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గుడ్లదొన వాసుదేవరావు, దుద్దుకూరు రమేష్ తెలిపారు. బుధవారం నెల్లూరు జిల్లా జర్నలిస్టు భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పూజా కార్యక్రమంలో పాల్గొన్న బ్రాహ్మణ దంపతులకు వస్తుసామాగ్రి, ప్రసాదములు, అక్షం తలు సంఘం వారు సమకూర్చడం జరుగుతుందన్నారు. పూజా కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా మహిళా విభాగ కార్యవర్గ సభ్యులు, జిల్లా అర్చక సమాఖ్య కార్యవర్గ సభ్యులు, జిల్లా యువజన విభాగ కార్యవర్గ సభ్యులు, జిల్లా అర్చక పురోహిత కార్యవర్గ సభ్యులు, జిల్లా అనుబంధ సంఘాల కార్యవర్గ సభ్యులు జిల్లాలో ఉన్న బ్రాహ్మణ బంధువులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. శ్రీ బీమరథి శాంతి, షిష్టి పూర్తిలో పాల్గొను దంపతులు సాంప్రదాయ దుస్తులలో రావాలన్నారు. అంతేకాకుండా పంచ పాత్ర, ఉద్దరిణి, హారతి ప్లేటు తీసుకొని రావాలని సూచించారు. వ్రతంలో పాల్గొను దంపతులకు పూజా సామాగ్రి సంఘం వారే ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో నారాయణరావు, శ్రీధర్ శర్మ, గడ్డం జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 14 నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఈనెల 14 నుండి 20వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. నెల్లూరు నగరంలోని రేబాల వారి వీధిలో ఉన్నటువంటి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఈ వారోత్సవాల సందర్భంగా బాలల దినోత్సవం, పుస్తక ప్రదర్శన, కవి సమ్మేళనం, మహిళా సాధికారతపై చర్చా గోష్టి తదితర కార్యక్రమాలతోపాటు విద్యార్థినీ విద్యార్థులకు వివిధ విజ్ఞానదాయక పోటీలు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజాతో కలసి జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.

## ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ నగరంలోని సిటీ నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ విభాగంతో కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రహంతూ జానీ, అనిల్ కుమార్, ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మూలస్థానేశ్వర స్వామి వారి ప్రాకారోత్సవం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేట లో వెలసియున్న శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూల స్థానేశ్వర స్వామి ఆలయం నందు కార్తీక మాసం సందర్భంగా బుధవారం భక్తులు విశేషంగా స్వామి అమ్మవార్ల దర్శనానికి విచ్చేశారు. అనంతరం సాయంత్రం స్వామి అమ్మవార్ల ప్రాకారోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులకు దేవస్థానం వారు తీర్ధ ప్రసాదములు అందించారని ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

## ప్రసన్న వెంకటేశ్వర స్వామి కార్తీక దీప శోభ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మాగుంట లేఔట్‌లోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక మాసం సందర్భముగా భక్తులు బుధవారం ఉదయం నుండి శ్రీవారి దర్శనం చేసుకున్నారు. కార్తీక మాసంలో శివుడు, శ్రీనివాసుడు ఇరువురికి ప్రీతికరం. భక్తులు భారీగా తరలివచ్చి ఉదయం నుండి కార్తీక దీపాలు వెలిగించి శ్రీవారిని స్మరించుకున్నారు. అనంతరం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక దీపాలు వెలిగించి శ్రీవారిని దర్శించి తరించినారు. ఆలయం వారు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసి వారికి తీర్థప్రసాదాలు ఆందించారు.

## ర్యాలీ, బహిరంగ సభలను విజయవంతం చేయండి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరిని రెవెన్యూ డివిజన్ చేయాలని కోరుతూ గురువారం ఉదయగిరి పట్టణంనందు జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టే భారీ ర్యాలీ అనంతరం నిర్వహించే బహిరంగ సభలను విజయవంతం చేయాలని ఉదయగిరి డెవలప్మెంట్ ఫోరం ప్రతినిధులు షేక్‌ఎండీ ఖాజా, శ్రీరామచంద్ర మూర్తిలు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. మెట్ట ప్రాంతమైన ఉదయగిరిని రెవెన్యూ డివిజన్ చేయాలని ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులకు అనేకమార్లు విన్నవించామన్నారు. ప్రభుత్వానికి వారంతా సానుకూలంగా ప్రతిపాదనలు పంపామని తెలిపారన్నారు. అయితే మంత్రివర్గ ఉపసంఘం ఏలాంటి ప్రతిపాదన చేయకుండా మొండిచేయి చూపడం దారుణమన్నార ఇన్నిరంగాల్లో అభివృద్ధికి నోచుకోని ఉదయగిరిని రెవెన్యూ డివిజన్ చేసి అభివృద్ధి వైపు అడుగులేసేలా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.